

ఆంధ్రప్రభ

సికింద్రాబాద్

హైదరాబాద్ బుధవారం 25 డిసెంబర్ 2013

## యశోద ఆసుపత్రిలో విజయవంతంగా

# గుండె మార్పిడి చికిత్స



వెంకటరమ్యతో యశోద ఆసుపత్రి వైద్యులు

**సికింద్రాబాద్, డిసెంబర్ 24 (కెఎన్ఎన్) :** దేశంలోనే అత్యంత అరుదైన చికిత్సగా పేరుగాంచిన గుండె మార్పిడి శస్త్ర చికిత్సను సికింద్రాబాద్ లోని యశోధ ఆసుపత్రి వైద్యులు విజయవంతంగా నిర్వహించి శస్త్ర చికిత్స విధానంలోనే ఒక ప్రత్యేకతను సాధించారు. యశోధ ఆసుపత్రుల మేనేజింగ్ డైరెక్టర్ డా. జిఎస్ రావు దీనికి సంబంధించిన వివరాలను మంగళవారం వెల్లడించారు. రాష్ట్రంలోని పిఠాపురం ప్రాంతానికి చెందిన 25 సం. గృహిణి శ్రీమతి వెంకట రమ్యకు కొద్దికాలంగా గుండె సంబంధమైన సమస్యతో సతమతమవుతున్నది. 7సం. క్రితం ఈమె ఒక ఆడబిడ్డకు జన్మనిచ్చింది. ఆ సమయంలో గర్భవతిగా ఉన్నప్పుడు ఆమెకు గుండెకు సంబంధించి సమస్య తలెత్తడంతో కాకినాడలోని రుద్రోహ నిపుడిని సంప్రదించింది. ఆయన సూచన మేరకు ఆమె సికింద్రాబాద్‌లోని యశోధ ఆసుపత్రిలో మెడికల్ టెస్టులు చేయించుకున్నారు. పరీక్షలు నిర్వహించిన యశోధ ఆసుపత్రి వైద్యులు ప్రముఖ కార్డియాలజిస్టు డా.ఎజికె గోఖ్లే, డా. రాజశేఖర్ ఆమెకున్న సమస్య తీవ్రమైనదని దీనికి గుండె మార్పిడి చికిత్స తప్ప మరేమి మార్గం లేదని నిర్ధారించారు. గుండె మార్పిడి చికిత్సకు జీవన్ దాన్ అనే సంస్థ ప్రముఖులు గుండెను దానం చేయడానికి ముందుకు రావడంతో వెంకటరమ్యకు గుండె మార్పిడి చికిత్స చేయడానికి యశోద ఆసుపత్రి వైద్యులు ఏర్పాట్లు చేసుకొని ఈనెల 15వ తేదిన వెంకట రమ్యకు యశోధ ఆసుపత్రి వైద్యులు డా.గోఖ్లే, డా.రాజశేఖర్ పర్యవేక్షణలో గుండె మార్పిడి చికిత్సను విజయవంతంగా నిర్వహించారు. ఈ విషయంలో చికిత్సను విజయవంతంగా నిర్వహించినందుకు డాక్టర్లను ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ డా. జిఎస్ రావు అభినందనలతో ముంచెత్తారు. యశోధ ఆసుపత్రి చరిత్ర ఇదొక మైలు రాయి అని ఆయన ఈ సందర్భంగా అభివర్ణించారు.